Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక సూర్య


www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 25 ఆగష్టు 2024

పేజీలు: 05





# సెప్టెంబర్ 15 లోపు రుణమాఫీ చేయాలి.

- ప్రభుత్వానికి అల్టిమేట్ ఇచ్చిన జేపీసీ నాయకులు.
- మూడు నియోజకవర్గాల రైతులతో మహాధర్నా.
- అధిక సంఖ్యలో తరలివచ్చిన రైతులు

ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 24 సూర్య మేజర్ న్యూస్.

ఎలాంటి షరతులు లేకుండా రైతులకు సెప్టెంబర్ 15 తేదీ లోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని, లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడికి వెనుకాడేది లేదని జేపీసీ నాయకులు స్పష్టం చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ రైతు ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం మామిడిపల్లి గ్రామ శివారు 44 వ నెంబర్ జాతీయ రహదారిపై రైతు మహా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేపీసీ నాయకుల పిలుపు మేరకు నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాల నుండి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మహా ధర్నాను ఉద్దేశించి ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ప్రభాకర్, దేగాం యాదగౌడ్, ఇట్టేడి లింగారెడ్డి, నూతల శ్రీనివాస్ రెడ్డి, అర్గుల్ సురేష్, బి దేవరాం తదితరులు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 15 లోపు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేయకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వారు హెచ్చరించారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు 7500 రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు లేనిదే రాజ్యం లేదని, అలాంటి అన్నదాతలు కన్నీరు పెట్టుకుని పరిస్థితి తీసుకురావద్దని స్పష్టం చేశారు. ఈ ఉద్యమం ప్రారంభం మాత్రమేనని సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. రైతులు ఆదాని, అంబానీ, టాటా, బిర్లాలు కాదని అన్నారు. రైతులు కష్టపడితేనే కడుపులోకి అన్నం వస్తుందని వారు పేర్కొన్నారు. ఆనాడు వరంగల్ సభలో ఆంక్షలు లేని రైతు రుణమాఫీ చేస్తానని ఎందుకు ప్రకటించావని జేపీసీ నాయకులు ప్రశ్నించారు. రైతుల జీవితాలతో చెలగాటమాడటం మానుకోవాలన్నారు. ఆర్మూర్ ప్రాంతం ఉద్యమాలకు అడ్డగా నిలిచిందన్నారు. గతంలో ఎర్రజొన్న రైతులు చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా చరిత్రలో గుర్తుండి పోయిందని

2





# పిసిసి రేసులో ఇందూరు వాసులు

## జిల్లాకు దక్కని మంత్రి పదవి...

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, ఆగష్టు 24

రాష్ట్ర ముఖ్యమంత్రి అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే నూతన పిసిసి అధ్యక్షులు నియమాకం జరుగుతుందని అప్పట్లో చర్చ జరిగింది. ఏఐసీసీ ఆదేశాల మేరకు త్వరలో పిసిసి నూతన అధ్యక్షుని నియమించవలసిందిగా పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు నూతన పిసిసి అధ్యక్షుని అవసరం ఎంతైనా ఉందని ఏఐసిసి భావించి వెంటనే నూతన పిసిసి అధ్యక్షున్ని నియమించాలని కోర్ కమిటీ తీర్మానించింది. ఎట్టకేలకు పిసిసి అధ్యక్షున్ని నియమించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతలు తీసుకొని రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి కేసి వేణుగోపాల్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దాస్ వంశీ వీరందరూ కలిసి ఎఐసిసి ఆది నాయకత్వంతో చర్చలు జరిపి ఎట్టకేలకు నూతన పిసిసి అధ్యక్షునికి ఏర్పాటుకు మార్గం సుగమమైంది. నేడో రేపు నూతన పిసిసి అధ్యక్షున్ని ప్రకటించడంతో పాటు మంత్రివర్గ విస్తరణ కూడా ఉంటుందని వర్గాల సమాచారం. పిసిసి అధ్యక్షునిగా పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నప్పటికీ నూతన పిసిసి అధ్యక్షులు ఏర్పడిన తర్వాత ఇటు పార్టీ, అటు ప్రభుత్వం జోడెద్దులాగా అభివృద్ధి బాటలో నడవాలని అధిష్టానం సూచిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా మంత్రులను ప్రమాణ స్వీకారానికి ఎవరెవరిని తీసుకున్నాలనేది దానిపై ఏఐసిసి నాయకులు సోనియాగాంధీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ అధ్యక్షులు మల్లికార్జున

2

# సెప్టెంబర్ 15 లోపు రుణమాఫీ చేయాలి.

## ప్రభుత్వానికి అల్టిమేట్ ఇచ్చిన జేపీసీ నాయకులు

( మొదటి పేజీ తరువాయి )



వారు వివరించారు. మరో ఉద్యమానికి తెరలేపి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా అవకాశం ఇవ్వవద్దని సూచించారు. ఈ రైతు మహా ధర్నా నిరసన కార్యక్రమానికి బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, బాల్కొండ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ హైలెట్ మల్లికార్జున్ రెడ్డి, బిజెపి జెడ్పిటిసి తనుజారెడ్డి ,బిజెపి రాష్ట్ర నాయకురాలు విజయభారతి, పెద్దల్ల గంగారెడ్డి పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొని రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి చేపట్టిన ధర్నా సభా స్థలికి వచ్చిన ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్ రైతులతో మాట్లాడారు. జేపీసీ నాయకులు ఇచ్చిన వినతి పత్రాన్ని తీసుకున్నారు. ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు మహాధర్నకు పోలీసు ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చినప్పటికీ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతు జేపీసీ నాయకులు నక్కల భూమేష్, మచ్చర్ల సాగర్, సంతోష్ రెడ్డి, మోతె రమేష్, ఆర్మూర్ ఏసిపి భస్వా రెడ్డి ఆధ్వర్యంలో మూడు నియోజకవర్గాల పరిధిలోని సిఐలు, ఎస్ఐలతో పాటు ఆర్మీడ్ రిజర్వ్ పోలీసులు, మహిళ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

# పిసిసి రేసులో ఇందూరు వాసులు

## జిల్లాకు దక్కని మంత్రి పదవి...

( మొదటి పేజీ తరువాయి )

ఖర్గే లతో సమావేశ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వచ్చిన తర్వాత మంత్రివర్గ ఏర్పాటు ఉంటుందని విస్వశనీయ వర్గాల సమాచారం. ఏది ఏమైనాపటికి ఎవరికి వారే రాష్ట్ర మంత్రి పదవి కొరకు లాభియింగ్ చేస్తున్నట్లు సమాచారం.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు మంత్రి పదవి ఇవ్వకపోవడం గమనర్హం. కాంగ్రెస్ పార్టీ నుండి నిజామాబాద్ జిల్లాలో బోధన్ నియోజకవర్గం నుంచి పి. సుదర్శన్ రెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి మదన్మోహన్ రావు, నిజామాబాద్ రూరల్ నుంచి భూపతిరెడ్డి లో వీరిలో మంత్రి పదవి ఎవరికి వరిస్తుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయినప్పటికీ మాజీ మంత్రి పి సుదర్శన్ రెడ్డి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే సుదర్శన్ రెడ్డి మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డికి అత్యంత బంధువు కాబట్టి ఆయనకు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఎల్లారెడ్డి నియోజక వర్గం నుండి గెలుపొందిన మదన్ మోహన్ రావు ఎఐసిసి నాయకుల ద్వారా మంత్రి పదవి కొరకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, వీరిద్దరిలో జిల్లాకు మంత్రి పదవి ఎవరికి వివరిస్తుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది. త్వరలో రెండు మూడు రోజుల్లో వీరిలో ఒకరు మంత్రి పదవిగా ప్రమాణ స్వీకారం చేస్తానడంలో సందేహం లేదు. ఒక పక్కన ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ కూడా మైనార్టీ లో మంత్రి పదవి కొరకు తన వంతు ప్రయత్నం ఏఐసిసి నాయకుల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడంతో షబ్బీర్ అలీ కి వచ్చే అవకాశాలు కూడా లేకపోలేదు. ఏమైనా ప్పటికీ మరో రెండు మూడు రోజుల్లో మంత్రి పదవి ఎవరికి దక్కుతుందో వేచి చూడాల్సినఅవసరంఉంది.

# ఐటీ శాఖ మంత్రిని కలిసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి

భిక్కనూర్, ఆగష్టు 24, సూర్య మేజర్ న్యూస్



రాష్ట్ర శాసనసభ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి శనివారం హైదరాబాదులోని మంత్రి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్రంలో పెట్టుబడుల కోసం విదేశాలకు వెళ్లి పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రం రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీ పడుతుందని, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని, వారికి కావలసిన సదుపాయాలు రాష్ట్రంలో ఉన్నాయని చెప్పారు.

# బోర్గం ఆది బసవేశ్వర ఆలయంలో అన్నదానం.

## ప్రసాద వితరణ దాతగా నిలిచిన శ్రావణి దేవేందర్ రెడ్డి

బాన్సువాడ, ఆగష్టు 24, సూర్య మేజర్ న్యూస్



శ్రావణమాస చివరి శనివారం సందర్భంగా బోర్గం శ్రీ ఆది బసవేశ్వర జాతర నిమిత్తం బోర్గం బసవేశ్వర మఠ పీఠాధిపతి శ్రీ సద్గురు సోమలింగేశ్వర స్వామి ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రసాదం వితరణ దాతగా మాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్దపట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి నిలిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ., ఊరు ఎప్పుడు పాడి పంటలతో, గ్రామ ప్రజలందరు సుఖ సంతోషాలతో కళకళలాడుతూ ఉండాలని అన్నారు. అలాగే ఈ జాతరను పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ మఠాధిపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి (ఉద్యమ ఫోరం బాన్సువాడ డివిజన్ ప్రధాన సలహాదారు) శ్రీధర్ పూజారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోబురు జనార్దన్ రెడ్డి, సునుగురు పెద్ద బసవయ్య, పుట్టి శేఖర్, గుజ్జరి రంజిత్ కుమార్, గొబ్బూరు సాయి రెడ్డి, వడ్ల వెంకటేశం మంద శ్రీనివాస్, నాగభూషణం, వడ్ల లక్ష్మణ్ వడ్ల సాయిరాం, దారం బసవరాజ్, గాదె రమేష్, సంగ్యం బసవ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, విట్టల్ రెడ్డి, మంద పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక ఒకరి ఆత్మహత్య

సదాశివనగర్, ఆగష్టు 24, సూర్య మేజర్ న్యూస్

సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన తడిగం రాజిరెడ్డి (41) అప్పుల బాధ తాళలేక శుక్రవారం రాత్రి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. దుబాయ్ నుంచి తిరిగి వచ్చి అప్పుల పాలు కావడంతో మానసిక ఇబ్బందులకు గురై లుంగితో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు ఎస్సై రంజిత్ కేసు నమో దు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# అక్రమంగా తరలిస్తున్న

# మూడు ఇసుక టిప్పర్ల పట్టివేత.

ఎడపల్లి, ఆగష్టు 24,సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండల కేంద్రంలో శనివారం ఉదయం తాసిల్దార్ ధన్వాల్ సింగ్ బోధన్ నుండి నిజామాబాద్ కు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక టిప్పర్లను పట్టుకొని ఎడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా మొరం ఇసుక తరలించినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి తెలిపారు.



## స్వర్గ ధామరథం గ్రామానికి అందజేసిన మంగళపల్లి ఫౌండేషన్.

ఎడపల్లి, ఆగస్టు 24, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండలం తానాకాలన్ గ్రామంలో మంగళపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వర్గ ధామరతాన్ని శనివారం గ్రామానికి అందజేశారు. ఈ సందర్భంగా మంగళపల్లి నర్సింలు ఊరును వదిలి 30 సంవత్సరాలు అయినా, ఊరు మీద మమకారంతో ఊరి కోసం ఏమైనా చేయాలని, రెండు లక్షల 50 వేలు వెచ్చించి, తన సొంత డబ్బులతో తన తల్లిదండ్రుల సరస్వతి పెద్ద గంగారం జ్ఞాపకార్థం స్వర్గ దామ రతాన్ని తయారు చేయించి గ్రామ పంచాయతీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పి.భాస్కర్ రెడ్డి, ఆకుల సురేష్, శ్రీనివాస్, రాజారెడ్డి, గోపికృష్ణ, అరవింద్, సూర సాయిరెడ్డి, సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అన్నసాగర్ పాటశాలకు మైక్ సెట్ అందించిన ఉపాధ్యాయులు.

ఎల్లారెడ్డి, ఆగస్ట్ 24, సూర్య మేజర్ న్యూస్



అన్నసాగర్ పాఠశాలలో గత విద్యా సంవత్సరం వరకు పని చేసి బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు జోసఫ్ రత్నకాంత్ , సిద్ధి రామగౌడ్ లు సంయుక్తంగా పాఠశాల పై చవుకుంటున్న చిన్నారులపై ప్రేమ కొద్ది అవసరమైన అహూజ కంపెనీ పోర్టబుల్ మైక్ ను శనివారం తాజా మాజీ సర్పంచ్ పెరుగు నాగరాజ్ ఆధ్వర్యంలో బహూకరించారు. దాంతో గ్రామ పెద్దలు, పిల్లల తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తాజా మాజీ సర్పంచ్ పెరుగు నాగరాజు మాట్లాడుతూ., ఉపాధ్యా యులు బదిలీ పై వెళ్ళిప్పటికీ పాఠశాల పై చూపిన అభిమానానికి వారి దాతృత్వం ను అభినందించారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాద్యయుడు విఘ్నేష్ రెడ్డి తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## గాంధారిలో వరుస దొంగతనాలు

గాంధారి, ఆగష్టు 24, సూర్య మేజర్ న్యూస్



గత వారం రోజులుగా గాంధారి మండల కేంద్రంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. గత ఐదు రోజుల క్రితం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగతనం జరుగగా పోలీసులు మూడు రోజుల్లో దానిని చేద్దించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అయితే మళ్ళీ శుక్రవారం రాత్రి గ్రామంలో మళ్ళీ ఒక దొంగతనం జరిగినట్లు స్థానిక ఎస్ఐ ఆంజినేయులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన పత్తి శ్రీనివాస్ తన కుటుంబం తో సహా శుక్రవారం రాత్రి 9 గంటలకు తన బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండగా మర్కల్ గ్రామానికి వెళ్లారు. తిరిగి మళ్ళీ అదే రోజు రాత్రి 12 గంటల సమయంలో ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో దొంగతనం జరిగినట్లు గమ నించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పలగొట్టి ఇంట్లో బీరువాలో ఉన్న రెండున్నర తులాల బంగారం, ఇరవై తులాల వెండితో పాటు నగదును దొంగలించుకొని పోయారని బాధితుడు తెలిపారు. పత్తి శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం తో సాక్ష్యాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. గ్రామంలో గుర్తు తెలియని, అనుమానస్పద వ్యక్తులు తిరిగినట్లైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, ఆగస్టు 24

సీఎం సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మండలంలోని అమ్రాద్, ఓడ్యాట్‌పల్లి, బోర్గం (కే) గ్రామాలలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పైడి 109 చెక్కు లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ., రాజకీయాలు, కులాలు, మతలు చూడకుండా అందరికీ చెక్కులు రావడం జరిగిందని ప్రభుత్వ పథకాలు కూడా నిజమైన లబ్ధిదారులకు వచ్చేలా చూస్తానని సెప్టెంబర్ నెలలో రేషన్ కార్డు దరఖాస్తులు, పింఛన్ల దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని నిజమైన లబ్ధిదారులకు వచ్చే విధంగా చూస్తానని అలాగే ఇల్లు లేని వారికి మాత్రమే 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఉన్న వారికి ఇస్తే లేని వారు తిరగబడలాని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే హిందువులంత ఐక్యంగా ఉండాలని హిందూ సమాజం ఇతరులకు ఆదర్శంగా ఉండాలని కులాలకు అతీతంగా అభివృద్ధిని కోరు కోవలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, వినోద్, రమేష్ నాయక్, సంతోష్, గంగారెడ్డి తదితరులు పాల్గొ న్నారు.

## బ్రిలియంట్, కృష్ణవేణి పాఠశాలలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు







ఎల్లారెడ్డి, ఆగస్టు 24, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గల పలు పాఠశాలల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిపారు, శనివారం, ఉదయం ఆయా పాఠశాలలను అలంక రించి అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశా లకు చెందిన విద్యార్థులు వేసిన వేషధారణలు ఎంత గానో ఆకట్టుకున్నాయి. పట్టణంలో గల కృష్ణవేణి హై స్కూల్, బ్రిలియంట్ హై స్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ని కృష్ణుని వేషధారణలో విద్యార్థిని, విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా పాఠశాలల, ప్రిన్సిపాల్, నాగేశ్వర్, సునీల్ శర్మ ఆధ్వర్యంలో వేడుకలు కనుల పండగగా నిర్వ హించారు. పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ఎంతో ఆనందోత్సవాల మధ్య కృష్ణాష్టమి వేడుకల్లో భాగ స్వామ్యం అయ్యారు. వేడుకల అనంతరం పాఠశాల ఆవరణంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టం పై అవగాహన సదస్సు



బాన్సువాడ, ఆగష్టు 24, సూర్య మేజర్ న్యూస్

బాన్సువాడ పట్టణంలోని సాయికీర్తి జూనియర్ కళాశాలలో శనివారం సమాచార హక్కుచట్టం 2005 మరియు ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు క్రిమినల్ చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ మాజీ న్యాయమూర్తి ఏం.ఏ. సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు క్రిమినల్ కొత్త చట్టాల గురించి విద్యార్థినిలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ వడ్ల శ్రీనివాస్ చారి, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజకీయాన్ని సంతరించుకున్న రైతుల ధర్నా..

- బిజెపి బిఆర్ఎస్ ల మధ్య మాటల యుద్ధం.
- అసహనం వ్యక్తం చేసిన జేఏసీ నాయకులు.





**ఆర్మూర్ ప్రతినిధి, ఆగస్టు 24 సూర్య మేజర్ న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన మహా ధర్నా కార్యక్రమం రాజకీయాన్ని సంతరించుకుంది. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి గ్రామ శివారు 44 వ నెంబర్ జాతీయ రహదారిపై శనివారం జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు చెందిన రైతులు బైఠయించి దిగారు. ఆర్మూర్ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా రైతు ఉద్యమం లేవనెత్తారు. రుణమాఫీ విషయంలో రైతులకు జరిగిన అన్యాయాన్ని లేవనెత్తి ప్రభుత్వ లోపాన్ని ఎత్తిపట్టి సమస్య పరిష్కారం కోసం ఉద్యమించాలని జెఏసి నాయకులు పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఆనాటి పిసిసి అధ్యక్షుడు ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబర్ 9న అందరికీ రుణమాఫీ చేస్తానని ప్రకటించిన విషయాన్ని మరిచిపోయారని ఆరోపించారు. వడ్లు, మొక్కజొన్నలు, పసుపుకు మద్దతు ధర 500 ఇస్తామని చెప్పి మోసం చేశాడని విమర్శించారు. ప్రభుత్వాలు రైతులను బాధ పెట్టడం గాని మోసం చేసినప్పుడు రైతు ఉద్యమాలు ఏ విధంగా ఉంటాయో తెలిసే విధంగా బుద్ధి చెప్పాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ మాయమాటలతో అన్నదాతలకు కుచ్చుటోపి పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాకే చెందుతుందన్నారు. తెలంగాణ దేవుళ్లపై కొట్టు పెట్టుకొని ఆబాసుపాలు చేసి రైతులను బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా చేసిందని ఆరోపించారు. నేరుగా రుణమాఫీ చేయకుండా సాంకేతిక కారణాల వల్ల మాఫీ జరగడం లేదంటూ బ్యాంకుల మీద తోసేస్తున్నారని ఆయన విమర్శించారు. అనంతరం నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయమై డిసెంబర్ లో చెప్పింది 49 వేల కోట్లు కాగా జనవరి వచ్చేసరికి 40 వేల కోట్లు, జూలై నాటికి 31 వేల కోట్లు, చివరికి బడ్జెట్లో పెట్టింది 26 వేల కోట్లు చివరకు చెప్పింది 17 వేల కోట్ల రుణ మాఫీ. కాగా రుణమాఫీ అయింది మాత్రం 7500 కోట్లు మాత్రమేనని అన్నారు. 41.78 లక్షల మంది రైతులు ఉంటే 22 లక్షల మంది రైతులకు రుణమాఫీ అయినట్లు ఆయన వివరించారు. అనంతరం బిజెపి బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. బిజెపి సీనియర్ నాయకులు పెద్దోల్ల గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె గంగారెడ్డి లు మాట్లాడుతూ., రుణమాఫీ, రైతు భరోసా, విషయంలో రైతులకు బిజెపి పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మెడలు వంచి రుణమాఫీ చేసే వరకు పోరాటంలో ముందుంటామని హామీ ఇచ్చారు. బిజెపి టిఆర్ఎస్ నాయకులు ప్రసంగిస్తుండగా రైతులు అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి న్యాయం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కొన్ని సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రసంగాన్ని కేరింతలు కొడుతూ అడ్డుకున్నారు. దీంతో నిరసన ధర్నా లో ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్న వైనాన్ని గమనించిన రైతు జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలకతీతంగా రైతులు స్వచ్ఛందంగా చేపట్టిన మహాధర్నలో రాజకీయ నాయకులు చేరి రగడ చేయడం సరికాదన్నారు. మరోసారి ఉద్యమం జరుగుతే రాజకీయ నాయకులు ఎవరు పాల్గొనేది లేదని జేఏసీ నాయకులు వి ప్రభాకర్, దేగాం యాద గౌడ్, ఇట్టేడి లింగారెడ్డి, నూతల శ్రీనివాస్ రెడ్డి, అర్వాల్ సురేష్, నక్కల భూమేష్, సంతోష్ రెడ్డి, బి దేవరం మోతే రమేష్, మచ్చర్ల సాగర్ తదితరులు స్పష్టం చేశారు. కొందరు ఉద్యమాన్ని నీరుగారిచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఆర్మూర్ నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ పై ఆర్డీవో విచారణ.

- నాగిరెడ్డి పేట్ తహసీల్దార్ కార్యాలయంలో బాధితులతో విచారణ.
- విచారణ నివేదికను కలెక్టర్ కు సమర్పిస్తామన్న ఆర్డీవో.





**నాగిరెడ్డిపేట్, అగస్టు 24, సూర్య మేజర్ న్యూస్**

నాగిరెడ్డిపేట్ తహసీల్దార్ లక్ష్మణ్ పైన వచ్చిన అవినీతి ఆరోపణలపై ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ శనివారం విచారణ జరిపారు. తహసీల్దార్ కార్యాలయంలో దళారుల ద్వారా డబ్బులిస్తేనే పనులు చేస్తున్నారని ఆరోపిస్తూ పలువురు రైతులు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. ఈ వార్త కథనాన్ని అన్ని పత్రికల్లో శనివారం ప్రచురితం కావడంతో జిల్లా కలెక్టర్ అశిష్ సంగ్వాన్ తహసీల్దార్ పై వచ్చిన అవినీతి ఆరోపనల పై విచారణ జరిపి నివేదికను సమర్పించాలంటూ ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్ ను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీవో మన్నె ప్రభాకర్ శనివారం నాగిరెడ్డిపేట తహసిల్దార్ కార్యాలయంలో బాధిత రైతులతో విచారణ జరిపారు. విచారణ అనంతరం ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ., కలెక్టర్ ఆదేశాల మేరకు బాధితులతో విచారణ జరిపినట్లు తెలిపారు. నివేదికను జిల్లా కలెక్టర్ కు సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్డీవో విచారణ పూర్తి చేసి తన వాహనంలో వెలుతున్న సమయంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద కొందరు స్థానికులు తహసీల్దార్ ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ నినాదాలు చేశారు.

## రేషన్ షాపు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో కు వినతి

**బిక్కనూర్, ఆగస్టు 24, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని తిప్పాపుర్ హరిజనవాడలో నూతనంగా రేషన్ షాపును ఏర్పాటు చేయాలని శనివారం గ్రామానికి చెందిన దళిత నాయకులు ఎమ్మార్వో శివప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరిజనవాడకు రేషన్ షాప్ కిలోమీటర్ దూరం ఉండడంతో రేషను సరుకులు తెచ్చుకోవడానికి వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాలనీ లో వెంటనే రేషన్ షాపు ఏర్పాటు చేయాలన్నారు. గతంలో కూడా



రేషన్ షాపు ఏర్పాటుపై ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలోయువత అధ్యక్షులు ఇల్లందుల ప్రభాకర్, రజనీకాంత్, కాశీ గల్లా స్వామి, భరత్, శ్రావణ్ పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం.....

**భీమ్‌గల్ ఆగస్ట్ 24,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా విద్యనభ్యసించా లనుకునే భీమ్‌గల్ పరిసర ప్రాంతాల విద్యార్థులు ప్రవేశాల కోసం వెంటనే స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమ్‌గల్ పాఠశాల నందు దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక మండల విద్యశాఖాధికారి స్థానిక గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఓపెన్ స్కూల్ కో ఆర్డి నేటర్ స్వామి కోరారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు 10వ తరగతిలో ప్రవేశం పొందటానికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని, ఇంటర్మీడియట్లో ప్రవేశాల కోసం 15 సంవత్సరాలు నిండి ఉండాలని ఆయన తెలిపా రు. ఆసక్తి గల విద్యార్థులు సెప్టెంబరు 10వ తేదీ లోగా అడ్మిషన్లు పొందాలని ఆయన కోరారు. విద్యార్థులు ఓపెన్ స్కూల్ ప్రవేశాల కోసం క్రింది ఫోన్ నెంబర్లో సంప్రదించాలని ఆయన కోరారు.

9491534015, 9948082804

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...

రాజంపేట, ఆగస్టు 24, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండల శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేశధారణలు వేసి నృత్యాలు చేసి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండరినాథ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, సుస్మిత, నవ్య, నిఖిత, స్వప్న, రేణుక, స్నేహిత, మానస పాల్గొన్నారు.



# లిటిల్ ఫ్లవర్ స్కూలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.

భీమ్‌గల్, ఆగస్టు 24, సూర్య మేజర్ న్యూస్:

కృష్ణాష్టమి జన్మదినమైన పురస్కరించుకోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన కోలటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. రంగు రంగుల వస్త్రాలంకరణలతో 150 మంది చిన్నారులు కృష్ణుని వేశ్ష ధారణలో, 200 మంది చిన్నా రులు గోపికల వేష ధారణలతో నృత్యాలు చేస్తూ, ఈ కార్యక్రమానికి తలమానికమైన ఉట్లు కొట్టడం వంటి కార్యక్రమాలలో చిన్నారులు ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షఫీ మాట్లాడుతూ., విద్యార్థులు కుల, మతాలకు అతీతంగా మెలగాలని, శ్రీకృష్ణుడు బోధించిన గీతా సారాంశాన్ని అవలోకనం చేసుకొని మంచి మార్గంలో నడవాలని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ షఫీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సన, ప్రిన్సిపాల్ రాధాకృష్ణన్ నాయర్, ప్రైమరీ ఇంచార్జి బిన్ను, పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మంజీరకు పెరుగుతున్న వరద నీరు

బోధన్, ఆగష్టు 24, సూర్య మేజర్ న్యూస్

భారీ వర్షాల కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి సాలూరు మంజీరా నదికి వరద నీటి ప్రభావం పెరుగుతుంది. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద వచ్చి చేరడంతో మంజీరా పురవాళ్ళ తొక్కుతుంది. కావున చుట్టుపక్కల గ్రామ ప్రజలు అప్రమత్తం ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



# ఆర్థిక సహాయం అందజేత....

భీమ్‌గల్ ఆగస్ట్ 24, సూర్య మేజర్ న్యూస్

భీమ్‌గల్ మండలం ముచ్కూర్ గ్రామానికి చెందిన పొన్నాల గంగు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ఆమె వైద్య ఖర్చుల కొరకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడి బూరెడ్డి సంతోష్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు, కొరాడి లింబాద్రీ, మురారి, రాంరెడ్డి, బసిర్ రాజు, పల్లె లింబన్న, అభి రెడ్డి, చిన్న గంగన్న, గంగారెడ్డి, తెడ్డు అశోక్, నంగి రవి కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో మరో సింగిల్ విండో సొసైటీ ఏర్పాటు

బిక్కనూర్, ఆగస్టు 24, సూర్య మేజర్ న్యూస్

మండలంలోని కాచాపూర్ గ్రామంలో నూతనంగా సింగిల్ విండో సొసైటీ ఏర్పాటు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డి సి ఓ శ్రీనివాసరావు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి డైరెక్టర్ లింగాల కిష్టా గౌడ్ కు నూతన సొసైటీ ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా కిష్టా గౌడ్ మాట్లాడుతూ గ్రామస్తుల చిరకాల వాంఛ అయిన నూతన సొసైటీ ఏర్పాటు అభినందనీయమన్నారు. కాగా బస్వాపూర్ సింగిల్ విండో సొసైటీ పరిధిలో ఉన్న కాచాపూర్ లొ రైతుల సౌకర్యార్థం నూతన సింగిల్ విండో సొసైటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బస్వాపూర్ సొసైటీ సీఈఓ మహేశ్వరి పాల్గొన్నారు



# ఇందిరమ్మ కాలనీని పరిశీలించిన కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి

ఆగస్టు 24, సూర్య మేజర్ న్యూస్

శనివారం కామారెడ్డి పరిధిలోని పాత రాజంపేట ఆరవ వార్డులోని ఇందిరమ్మ ఇండ్లను కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ పరిశీలించారు. ఈ సందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ., ఇందిరమ్మ కాలనీవాసులు ఎన్నో రోజుల నుంచి విద్యుత్ కారణాలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారి డి.ఈ కళ్యాణ్ చక్రవర్తికి తెలియజేశారు. తన బృందంతో వెళ్లి ఎక్కడెక్కడ సమస్య ఉందో తెలుసుకొని డి.ఈ కి తెలియజేశారు డి ఈ వెంటనే ఇక్కడున్న సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. త్రాగు నీటి సమస్య డ్రైనేజీ సమస్య లేకుండా చూడాలని, మున్సిపల్ అధికారులకు చైర్పర్సన్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్ వార్డ్ కౌన్సిలర్, ఆకుల రూప రవి, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల వంశీ, మరియు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రజక బంధు కుటుంబానికి

# 10 లక్షల రూపాయలతో రజక బంధు ప్రకటించాలి

## తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

కామారెడ్డి, సూర్య మెజర్ న్యూస్, ఆగస్టు 24

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రజక సంఘం నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నల భాస్కర్, జిల్లా అధ్యక్షులు జువ్వాడి శ్రీకాంత్ లు మాట్లాడుతూ., రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్ర రజకుల యొక్క ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని రజక సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రతి రజక కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయంతో రజక బంధు ఏర్పాటు చేయాలని కామారెడ్డి జిల్లా నుండి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి రాజమల్లు, రాజశేఖర్, నాయకులు అనిల్, రవి, భాను, బాలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలకి ఎల్.ఈ. డి టివి వితరణ

భీమ్‌గల్, ఆగస్ట్ 24, సూర్య మేజర్ న్యూస్

భీమ్‌గల్ మండలం గోనుగొప్పుల గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలకి ఒక లాప్టాప్ మరియు ఎల్ఈడి టీవీ 50 వేల రూపాయల ఖర్చుతో చెరుకుపల్లి వంశస్తులైనటువంటి చెరుకుపల్లి రవీందర్ రెడ్డి విజేందర్ రెడ్డి మరియు వారి కుమారులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీడిసి అధ్యక్షులు వంజారి శంకర్, గా భోజ గౌడ్, ఎస్ఆర్ భూమేశ్వర్, చరణ్ గౌడ్, విడిసి సభ్యులు, గ్రామస్తులు, యువకులు, స్కూల్ యాజమాన్యం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

